# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 18 సెప్టెంబర్ 2023


## సౌమ్యనాథస్వామి ఆలయంలో ఎస్‌పి గంగాధర్

నందలూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా మాజీ ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు ఆదివారం నందలూరు మండలంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌందర్యవల్లి సమేత శ్రీ సౌమ్య నాథస్వామి ఆలయం దర్శన నిమిత్తం రావడం జరిగింది. ఆయన రాక సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు స్వామి చిత్రపటాన్ని, శాలువాతో సన్మానించారు. ఎస్‌పితో పాటు నందలూరు మండల పోలీసులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



వినాయక ఉత్సవాలు దృష్టిలో ఉంచుకొని ఆదివారం కడప నగరం మురళీ హాలు పక్కన ఉన్న ఎంజాయ్ క్రరీస్ పాయింట్ వద్ద ఉచిత మట్టి వినాయక విగ్రహాలను కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజాయ్ ఎస్‌క్రీం రవి, ఆయన సతీమణి 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మీల నేతృత్వంలో గత 10 సంవత్సరాలుగా ఇక్కడ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ వస్తున్నారన్నారు. ఈ సంప్రదాయాన్ని వారు కొనసాగిస్తూ సోమవారం జరుపుకునే వినా యక చవితి కోసం ఎంజాయ్ క్రరీ పాయింట్ వద్ద విగ్రహాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం అభినందనీయమని తెలిపారు. పర్యావరణ హితం, పర్యావరణ సమతుల్యం కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీనివాసులుతో పాటు సందీప్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితితో ఆధ్యాత్మిక శోభ

### పల్లె... పట్టణం తేడా లేకుండా భక్తి కోలాహలం

### గత పదేళ్లలో యేటా పెరుగుతున్న గణేష్ ఉత్సవ వేడుకలు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త



గణపతిపప్ప మోరియా... జైభోలో గణేష్ మహరాజ్‌కి జై... అంటూ 3 రోజుల నుండి 11 రోజుల వరకు పల్లె... పట్టణం తేడా లేకుండా వినాయకచవితికి ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడుతోంది. గత దశాబ్దకాలంలో వినాయకచవితి పండుగ వాతావరణమే మారి పోయింది. గణేష్ ఉత్సవాలంటే ఆధ్యాత్మిక ఉద్యమంలా మారింది. కోట్ల రూపాయల వ్యాపారానికి నాంది పలికింది. మామిడి ఆకుల నుంచి ఎక్కడా చూసినా కనిపించే గరిక కూడా వినాయక ఉత్సవాలకు వ్యాపారంగా మారింది. పండుగకు ఒకటి, రెండు రోజుల ముందు నుంచే వినాయ కుని పండుగ వ్యాపారం కోలాహలంగా మారుతోంది. ఘనములకు అధిపతి గణనాధుడి కృపాకటాక్షాల కోసం జనం పోటీ పడుతున్నారు. విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అనకూడదు కాని.. చందా ఇచ్చేందుకు పోటీ పడుతున్నారు. యేడాది పాటు వినాయకుని ఆశీస్సులు తమకు లభించాలని ప్రార్థిస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టించేందుకు హితోదిక సహాయం చేస్తున్నారు. ఏ స్థాయిలో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయంటే ఒక్కోచోట వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి కనీసం 3 రోజుల నుంచి 5 రోజుల పాటు వేడుకలు నిర్వహించాలన్నా లక్షలు ఖర్చు అవుతోంది. అయినా దాతలు ఆర్థిక సాయం అందించేందుకు పోటీలు పడుతున్నారు. ఇదీ గణనాధుని ఎఫెక్ట్. కొన్ని గ్రామాల్లో ఈ యేడాది తాము విగ్రహం పెడతామంటే మరికొందరు మేమూ పెడతామంటూ పోటీ పడడం ఒక ఎత్తు అయితే ఉత్సవ కమిటీలు ఏర్పడి ప్రతియేటా వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు అడ్వాన్స్ రిజర్వేషన్ చేసుకునే పరిస్థితి వరకు వెళ్లింది. ఇదీ వినాయకునిపై భక్తిభావం. ఖర్చు అవనసరంగా పెడుతున్నారనే ఒక కామెంట్ ఉన్నా... మారిన జనరేషన్ డబ్బును చూడడంలేదు. యాంత్రిక జీవితంలో కొద్దిరోజులైనా తమ ప్రాంతంలో భక్తిభావం, ఆధ్యాత్మిక వాతావరణం, సామూహిక భోజనాలు, పండుగ వాతావరణంలో పోటీలు, మానసిక ఉల్లాసం, ఇలా ఎన్నెన్నా కారణాలు చెప్పుకుంటూ పోవచ్చు. ఎందుకంటే విఘ్నాలు తొలగించే వినాయకుడు ఆశీస్సులు తమకు కలగాలని భక్తులు పూజ చేయడం ఒక ఎత్తు అయితే వినాయకచవితి పండుగ రోజు ఏకదంతుని పూజిస్తే యేడాదంతా విఘ్నాలు తొలగి తమ జీవితం శాంతి సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటుందనే అచంచెల భక్తి విశ్వాసం జనంలో నాటుకుపోయింది. అందుకే విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రాంతాల్లో ఎన్నిరోజులు వేడుకలు జరిగితే అందరూ రావడం, వేడుకల్లో పాల్గొనడం, అన్నదానాలు చేయడం, ప్రసాత వితరణ చేయడం చేస్తున్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో కలిసిమెలిసి జీవించే వాతావరణం మరింత పెనవేసుకు పోతోంది. ఇక హైదరాబాదులో ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసే వినాయకుని విగ్రహం దేశంలోనే చర్చనీయాంశం. బాలాపూర్‌లో లడ్డూ వేలం అంటే 20 లక్షల నుంచి 50 లక్షలు దాటుతోంది. భాగ్యనగరంలో వినాయకుని నిమజ్జన వేడుకలు ప్రపంచంలోనే రికార్డుగా మారాయి. ఇక వినాయకుని ఉత్సవాల అనంతరం ముగింపు వేడుకల్లో స్వామికి సమర్పించే లడ్డూ వేలం ఆర్థికంగా శ్రీమంతు లైన వారు వేలం పాట ద్వారా దక్కించుకుని ఆ ప్రసాదాన్ని పలువురికి పంచడం ఒక సాంప్రదాయంగా మారింది. హైదరాబాదుకే పరిమితమైన లడ్డూ వేలం పాటను నేడు మారుమూల గ్రామాల్లో కూడా వేల నుంచి లక్షలు పలుకుతోందంటే ఆర్థిక స్థితిమంతుడే కాదు... శరణు చూపే విఘ్నేశ్వరునిపై ప్రగాఢ నమ్మకంతోనే వేలం పాటలో లడ్డూను పొంది ప్రసాదంగా పంపిణీ చేస్తున్నారు. ఏది ఏమైనా వక్ర తుండ మహాకాయ.. కోటిసూర్య సమప్రభ నిర్విఘ్నం కురుమేదేవా... సర్వ కార్యేసు సర్వదా అంటూ గణనాధుని ప్రార్థించి ఏ పని మొదలు పెట్టినా విఘ్నాలు కలగవని భక్తుల నమ్మకం.



## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డిప్యూటీ సీఎం, కలెక్టర్

కడప, సెప్టెంబరు 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్దించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని.. ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా, జిల్లా ఇంఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆకాంక్షించారు. "వినాయక చవితి" పర్వదినాన్ని పురస్కరించుకుని... వారు ఆదివారం ఒక ప్రకటనలో.. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతి బింబాలు అని.. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.

ఆ మహాగణపతి ఆశీస్సులతో.. ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ... జడ్పి చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్, జేసి గణేష్ కుమార్, జిల్లాలోని ఎం.ఎల్.సీలు, ఎమ్మెల్యేలు ఆ ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలవాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వారు ఆ ప్రకటన లో కోరారు.

# మాజీ సీఎం అక్రమ అరెస్టు అమానుషం

### ప్రజా ప్రభంజనాన్ని ఏశక్తి ఆపలేదు

### 28 కుటుంబాలను పరామర్శించిన నల్లారి తనూజారెడ్డి



పీలేరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః

పీలేరు తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం, వైకాపా ప్రభుత్వం అధికార ముసుగులో నల్లారి అభిమానుల్ని నిర్బంధించడం అవివేకమని తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, సతీమణి నల్లారి తనూజారెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగళ్ళ, పుంగనూరు అల్లర్ల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న 28 కుటుంబాల్ని వారి కుటుంబ సభ్యులకు ప్రతి ఇంటికి వెళ్లి పరామర్శించి మేం ఉన్నాం అంటూ భరోసా కల్పించారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ఎవరైనా స్కామ్ పేరుతో అరెస్టు చేస్తే అవినీతి బయటకు రావాలి కానీ చంద్రబాబు అరెస్టుతో దేశ వ్యాప్తంగా ఆయన చేసిన పలు అబివద్ది కార్యక్రమాలు యువతకు ఉద్యోగాలు ఆయన చేసిన సేవలు , నిజాయితీ గురించి పెద్ద సంఖ్యలో బయటకొచ్చి రాష్ట్ర ప్రభుత్వ విధానాల్ని ఎండకడుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక , అవినీతి, అసమర్ధత పాలనకు చమరగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని వైకాపా ప్రభుత్వానికి రాజకీయ సమాధి ప్రజలే కడుతారన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్ర భవిష్యత్తు భావితరాల గురించి ఆలోచన కలిగిన మహోన్నత వ్యక్తి ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు. ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో భూ ఆక్రమణలు, ఇసుక రవాణా, వైన్, కక్షసాధింపు చర్యలు ప్రశ్నిస్తే కేసులు తప్ప అభివద్ది అనేది కనుచూపు మేరకు కనబడ లేదని విమర్శించారు.ప్రజా ప్రవాహం ముందు మహా రాజకీయ పండితులు సైతం తలకిందులౌతారని ప్రజల తీర్పుకు కట్టుబడి ఉన్నామని మా మౌనాన్ని పరీక్షించడం తగదని అన్నారు.

## మట్టి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప క్రైం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రు లకు వినాయక చవితి పర్వదిన సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు భక్తి భావం, సామ రస్యంతో పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిం చారు. డీజేలకు అనుమతి లేదని, ధ్వని కాలుష్యం కలగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో ఉన్న వినాయక మండప నిర్వాహకులు పోలీసు వారి సల హాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో పండగ నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

# ఎన్నికల్లో ఓడిపోతామనే అక్రమ కేసులు

### – ప్రభుత్వంపై మండిపడ్డ రెడ్డెప్పగారి శ్రీనివాసులురెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి



చంద్రబాబుకు మద్దతుగా రక్తంతో సంతకం చేస్తున్న బొజ్జా మైసూరారెడ్డి

పులివెందుల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రజా సభలకు, లోకేష్ యువగళానికి రోజురోజుకు వస్తున్న ఆదరణ చూసి వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, తెదేపా శ్రేణులపై కేసులు నమోదు చేసి ఎన్నికల్లో ఏకపక్షంగా ఉండేలా ప్రయత్నిస్తున్నాడని, రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిలు అన్నారు. పులివెందులలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలకు శ్రీనివాసులురెడ్డి ఆదివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీటెక్ రవి ఆధ్వర్యంలో పులి వెందులకు చెందిన సుమారు 50మంది యువత తెదేపాలో చేరారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే చంద్ర బాబునాయుడుపై అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపా రన్నారు. త్వరలో యువనేత లోకేష్‌ను కూడా జైలుకు పంపుతారని, ఆ వెంటనే నియోజకవర్గ ఇన్‌ఛార్జిలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి ఎన్నికల్లో ఎవరిని లేకుండా చేసుకుని ఏకపక్షంగా చేసుకోవాలని సీఎం జగన్ చూస్తున్నారన్నారు. కానీ అలాంటివి ఏవీ జరగవని, ప్రజలందరికీ జగన్ గుర్తించి అర్థమైందన్నారు. అందుకే చంద్రబాబుకు ప్రజలు మద్దతు ఇస్తున్నారన్నారు. ఐటీ విప్లవ పితామహుడిగా ఏపీలో చంద్రబాబును పిలుస్తారన్నారు. ప్రస్తుతం చేసిన అక్రమ అరెస్టుకు నిరసనగా ఐటీ ఉద్యోగాలు పొందిన ఎంతో మంది రోడ్లపైకి వచ్చి చంద్ర బాబుకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. దీన్ని చూస్తే ఆయన చేసిన అభి వృద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే వలసలు మొదలయ్యాయని, ఇకమీదట వైఎస్ఆర్‌సీపీ వచ్చే ఎన్నికల్లో చాప చుట్టాల్సిందే అన్నారు. ఈరోజు రిలే దీక్ష శిబిరంలో వేముల మండల నాయకులు, కార్యకర్తలు దీక్ష చేపట్టారు. జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి నేను బాబు వెంటనే అనే బోర్డుపై తన రక్తంతో సంతకం చేశారు.

# చంద్రబాబు అరెస్టు అక్రమం

### మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జబీఉల్లా

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వం పై నిరసనగలం ఎత్తుతున్నారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా అభిప్రాయపడ్డారు. ఆదివారం తమ నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమించిన నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం రాష్ట్రంలో పరిణామాలు దారుణంగా మారాయని ఆయన అరెస్టు అక్రమం అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం వ్యక్తం చేస్తున్నారన్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తమ నాయకుడు చంద్రబాబు బెయిల్ పై విడుదల కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ది ప్రసాదించాలని దేవదేవుడు వెంకటేశ్వర స్వామికి మొక్కుకునేందుకు తిరుమలకు పాదయాత్ర చేపట్టారన్నారు. ఆ పాదయాత్ర రోజురోజుకు ఒక మినీ యువగళంగా కొనసాగుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు పాదయాత్రలో కాలికి బొబ్బలు ఏర్పడిన ఎక్కడ పాదయాత్ర ఆపకుండా తన సంకల్ప బలంతో ముందుకు సాగుతున్నారని అడుగడుగున ఆయనకు జననిరాజనం పలుకుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు దిగజారి పోయేలా మంత్రి రోజా హద్దులు మీరు మాట్లాడుతుందని ఆయన విమర్శించారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు మద్దతు పలకడం శుభ పరిణామం అన్నారు ప్రవీణ్ రెడ్డి పాదయాత్ర ముగిసిన అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇది ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు అక్రమ అరెస్టులు తప్పుడు కేసులు ఎన్ని పెట్టినా భయపడే ప్రసక్తి లేదని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ టిడిపి నాయకులు పాణ్యం సుబ్బరాయుడు ఛత్రిగడ్డ భాష పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు

### - గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మ కంగా అందిస్తున్నామని ఎమ్మెల్యే డా.సుధా అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ లోని 7వ వార్డులో వార్డు కౌన్సిలర్ గానుగపెంట సమత, వార్డు ఇన్‌ఛార్జి గానుగ పెంట రమేష్ బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి వైసీపీ ప్రభుత్వంలో ఎంత మేర లబ్ధి చేకూరిందన్న విషయాలను వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా సచివాలయ వ్యవస్థ ఎంతగానో పని చేస్తోందన్నారు. మున్సిపాలిటీలో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్క రించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా 7వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి వార్డులో ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటున్న వార్డు కౌన్సిలర్, ఇన్‌ఛార్జిలను ప్రశంసించారు. ప్రతి వైసీపీ కార్యకర్త, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలుపరిష్కరించేలా కృషి చేయాలన్నారు. గడప గడప కార్యక్రమంలో వచ్చే సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ ఎద్దారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు అనీల్‌కుమార్ రాజు, రమణ, వైవీయూ కౌన్సిల్ మెంబర్ చిన్న సుబ్బారావు, డాక్టర్ శ్రీను, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది, ఫేమస్ బేకరీ అమానుల్లాతో పాటు పలువురు వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కలికిరిలో పిచ్చికుక్క వీరంగం

### – 35 మందికి గాయాలు

కలికిరి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



కలికిరి రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఆదివారం పిచ్చి కుక్క వీరంగం సృష్టించి కనపడిన వారిని కనపడినట్లే 35 మందిని కరిచింది. దీంతో కుక్క కాటుకు గురైన వారు కలికిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి యాంటీ రాబిస్ వ్యాక్సిన్‌ను వేయ డం జరిగింది. మరో 6 మందికి తీవ్ర రక్తగాయాలు కావడంతో వారిని ఆసుపత్రిలోనే అడ్మిట్ చేసుకొని ఇమ్మినో గ్లోబలెన్స్ వ్యాక్సిన్ వేయం జరిగింది. పిచ్చికుక్క వీరంగంతో కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి బాధితులతో కిటకిటలాడింది.

## చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం తగదు

### – నిరాహారదీక్ష చేసిన టీడీపీ నాయకులు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్ర బాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించడం తగదని టీడీపీ నాయకులు గాజుల పల్లి రాఘవేంద్ర అన్నారు. స్థానిక గాజులవీధి శారదానిలయం వద్ద నగర అధ్య క్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్ర బాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చేయని నేరానికి అక్రమ కేసులు పెట్టడం తగద న్నారు. ఎఫ్‌ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేకపోయినా అరెస్టు విడ్డూరంగా ఉంద న్నారు. ప్రజాస్వామ్యంలో భావస్వేచ్ఛకు తావులేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలో టీడీపీ నాయకులు, రాంప్రసాద్, కొమ్మలపాటి సుబ్బ రాయుడు మహిళా నాయకురాలు చిప్పగిరి మీనాక్షి పాల్గొన్నారు.

## ప్రధాని పుట్టినరోజు సందర్భంగా వీరభద్రస్వామి ఆలయంలో పూజలు



మైదుకూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి సన్నిధి నందు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండి ఎల్లవేళలా ఆ వీరభద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లింగందిన్నే చిన్న గోపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పూజారి లక్ష్మయ్య, సుబ్బరామిరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటసుబ్బయ్య, రమణయ్య పిచ్చయ్య పూజలు చేశారు. అనంతరం పల్లవోలులోని వృద్ధా శ్రమం నందు వృద్ధులకు అరటి పండ్లు పంచడం జరిగింది.. ఈ కార్య క్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ప్రదీప్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 23న వైసీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

దుబాయ్ దీరా ప్రాంతంలో ఉన్న ఖురి స్కై గార్డెన్ హోటల్‌లో సాయంత్రం 6 నుంచి రాత్రి 9 వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం ఉంటుందని డైరెక్టర్ ఇలి యాస్, వైకాపా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, కువైట్ పార్టీ సభ్యులు నాయని మహేష్‌రెడ్డి, రమణ యాదవ్, మన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, మర్రి కల్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం ఇందుకు సంబం ధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ వంతం చేయాల్సిందిగా కువైట్, యూఏఈలో సోషల్ మీడియా సైని కులు, కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూఏఈ కన్వీనర్ సయ్యద్ అక్రమ్, యూఏఈ ప్రధాన సలహాదారులు ప్రసన్న సోమిరెడ్డి, వైకాపా రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్‌రెడ్డి, ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షులు ఎన్ఆర్ఐ ప్రభుత్వ సలహాదారులు మేడపాటి ఎస్ వెంకట్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రభు త్వ సలహాదారులు చల్లా మధుసూదన్‌రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బీహెచ్, కువైట్, యూఏఈ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వకర్మ భగవానుని జయంతి



బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

బ్రహ్మంగారి మఠం మండలం కేం ద్రంలోని ఆంధ్ర కర్ణాటక విశ్వ బ్రాహ్మ ణ నిత్యాన్నదాన సత్రం నందు విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెండా ఆవిష్కరణతో ప్రారంభమై కలి సోత్సవం, హోమం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి గ్రామోత్సవం ఏర్పాటు చేయడం జరిగినది. రుంజ వాయిద్యం అక్క డున్న వారందరినీ ఆకర్షించడం విశేషం. భోజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొ రేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు, సోదరులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత హిందూ ధర్మ ప్రచారం

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం మండలం లోని కొత్త పల్లి, రేకలకుంట ,గొల్లపల్లి, బాలజీ నగర్ గ్రామంలలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది.దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని., ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- దుత్తలూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు జి .ప్రసాద్ గారు,జి.సుధాకర్, జి.పెంచలరత్నం, కే.నరసింహులు, సలీం, ఎం.నాగమ్మ, యు.రత్తమ్మ, డి.మధు, డి.రమణమ్మ, జి.మల్లీశ్వరి, డి.రమణయ్య, జీ.రమ్యశ్రీ, మధుప్రియ, యు.గాయత్రి, జి కృష్ణ, మీరా తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

## దొమ్మర కులాన్ని ఎస్టీలో చేర్చండి

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కోరిన దొమ్మర కుల సంక్షేమ సంఘం సభ్యులు



లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

దొమ్మర కులం సమాజంలో ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆదివారం రాయ చోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డిని దొమ్మర కుల సంఘం అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి రాయదుర్గం హరికృష్ణలు కోరారు. అలాగే దొమ్మర కుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ముందు దొమ్మర కులం ఎస్టీ జాబితాలో ఉండేదని కానీ అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం ఎస్టీ కులం నుంచి బీసీఏ జాబితాలోకి చేర్చి అన్యాయం చేశారని తెలిపారు. అప్పటి నుంచి సరైన రాయితీలు, ఉద్యోగ రాజ కీయాలలో రిజర్వేషన్లను కోల్పోయి దుర్బ ర జీవితాన్ని గడుపుతున్నామని తమ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు వేడుకున్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో ప్రస్తావించనని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొమ్మర కుల సంఘం అధ్యక్షులు శేఖర్, ఏడీఎన్‌డీసీ అన్నమయ్య జిల్లా అధ్య క్షులు దొమ్మర కుల సంఘం ప్రధాన కార్యదర్శి రాయదుర్గం హరికృష్ణ, ఆర్థిక కార్యదర్శి గుర్రప్ప, లక్ష్మ య్య, వెంకటరమణ, చలపతి, సుధాకర్, బాలకృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పండుగ జరుపుకోవాలి : డీఎస్పీ షరీఫ్

కడప వైద్యవిభాగం, క్రైం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



పర్యావరణాన్ని సంరక్షించుకునేలా మట్టి వినాయక విగ్రహాలతో వినాయక చవితిని జరుపుకోవాలని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ తెలిపారు. ఆదివారం 7రోడ్ల కూడలి సమీపంలోని ఎస్‌బీఐ ఎదురుగా ఉన్న పోతుల ట్రావెల్స్ వద్ద లయన్స్ క్లబ్ కడప, అన్నమయ్య వారి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ హాజరై విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. అందుకోసమే పోలీస్, ఫైర్, ఎలక్ట్రిషిటీ, మున్సిపాలిటీ శాఖలు సంయుక్తంగా ఒకే వేదికగా గణేష్ ఉత్సవాల కోసం అను మతులు, సింగల్ విండోలో మంజూరు చేశాయన్నారు. పోలీసు నియమ నిబం ధనలు పాటించి వినాయక మండలాల వద్ద భక్తిశ్రద్ధలతో పండగ జరుపు కోవా లన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోతుల వెంకట రామిరెడ్డి మాట్లా డుతూ వినాయక చవితి సందర్భంగా ఈనెల 19న అన్నదాన కార్య క్రమాన్ని కులాలకు, మతాలకు అతీతంగా లయన్స్ క్లబ్ కార్యదర్శి జనార్దన్ రాజు ఆధ్వ ర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రవీంరదనాథ్, గౌరీశంకర్, చంద్రఓబుళరెడ్డి, కొండారెడ్డి, మహ్మద్, ముఖేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉరుసు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన అమీర్‌పీర్ పెద్ద దర్గా ఉరుసు ఆదివారం ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా తెదేపా సీని యర్ నాయకులు వి.ఎస్. అమీర్‌బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహ్మాన్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, చాన్‌బాషా పాల్గొన్నారు.

## విశ్వప్రగతి చిట్స్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



కడప నగరం ఎన్‌జీవో కాలనీ లో ఉన్న విశ్వ ప్రగతి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం వద్ద ఆదివా రం సాయంత్రం లయన్స్ క్లబ్ ఆఫ్ అన్నమయ్య సౌజన్యంతో విశ్వ ప్రగ తి చిట్స్ ఆధ్వర్యంలో మట్టి గణ పయ్య విగ్రహాలను పంపిణీ చేశారు. విశ్వ ప్రగతి చిట్స్ ఎండీ తుంగా రమ ణయ్య, డైరెక్టర్ తుంగా వెంకటేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ అన్నమయ్య ఉపాధ్యక్షులు గౌరీశంకర్, ట్రెజరర్ దేవతి రవీంద్రనాథ్ 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అయిదేళ్లుగా మట్టి విగ్రహాలను ఇస్తున్నామని వాతా వరణ కాలుష్యాన్ని తగ్గించడానికి తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు.

## మట్టి వినాయక ప్రతిమను పూజిద్దాం



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించా లని కడప జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీని వాస్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యావరణ పరి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడిం చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలలో పర్యావరణ పరిరక్షణ కూడా ఉందని తెలి పారు. వినాయక చవితి పండగను పురస్కరించుకొని ఆదివారం కడప ఎర్రముక్క పల్లి రాజీవ్ మార్గ్ వద్ద గల దుర్గా స్టూడియో పాయింట్ నందు జీటీ కుమార్, జనసేన కోర్ కమిటీ సభ్యులు పత్తి విసఛ్ను ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం పెద్ద దర్గా వద్ద కోర్ కమిటీ సభ్యులు వినయ్ ఆధ్వర్యంలో 500ప్రతిమలు ఉచితంగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యా వరణాన్ని కాపాడుకుందాం అనే సిద్ధాంతాన్ని గట్టిగా కడప నగర ప్రజలకు వినిపిం చారు. అందరూ మట్టి వినాయకుని పూజించాలని పర్యావరణాన్ని కాపాడి కడప నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తమ వంతు బాధ్యతగా తోడ్పాటు అందిం చాలని కోరారు. నగర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన జీటీ కుమార్, జనసేన కోర్ కమిటీ సభ్యులు పత్తి విస్సు వినయ్‌లు ఆయన అభినందించారు. కార్య క్రమంలో రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ కార్యదర్శి సురేష్‌బాబు, జిల్లా మాజజీ సేవాదళ్ అధ్యక్షులు పంద్ర రంజిత్‌కుమార్, కోర్ కమిటీ సభ్యులు చార్లెస్, బోరెడ్డి నాగేంద్ర, స్వరూప్, జనసైనికులు, మహిళలు పాల్గొన్నారు.

## 8 మంది జూదర్లు అరెస్టు

రాజుపాళెం, సెప్టెంబర్17, ప్రభాతవార్త

మండల పరిధిలోని పర్లపాడు గ్రామంలోని శివార్లలో జూదం అడుతున్న స్థావరంపైన ఆదివారం యస్ఐ రాజగోపాల్ తన పోలీసు సిబ్బందితో దాడి చేసి 8 మంది జూదర్లను అరెస్టు చేసి వారి వద్దనుండి రూ.4140లు నగదును స్వాదీనం చేసుకొని వారిపైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రధాన నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోనేటి కృష్ణ ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రొద్దుటూరు అగస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భార తీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి పాల్గొని భారత దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ముందుకు తీసుకుపోతున్న ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజ ు చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా రుద్రయాగం



భారత ప్రధానమంత్రి నరేం ద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించు కుని ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రొద్దుటూరు నియో జకవర్గం బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివా సులు ఆదివారం రుద్రయాగం నిర్వహిం చారు. ఈ యాగంలో కడప పార్లమెంటు జిల్లా అధ్యక్షులు వంగల శేషుభూషణ్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన యాగం 10 గంటల వరకు కొనసాగింది. ఈ యాగంలో నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపి నాయమకుల ఆత్మీయ సమావేశం



పోరుమామిళ్ల సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పాలన అభివృద్ధిపై ఎమ్మెల్సీ డిసీ గోవిం ద్ రెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు చేయు అరాచకమైన పనులను ఎండ గట్టుతూ నాలుగు మండలాలకు సంబం ధించిన వందల సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎంపిటీసీలు, జడ్పీటీసీలు ఎంపీపీ లు సర్పంచులు మాజీ సర్పంచులు కార్యకర్తలు ఏకమై ఎమ్మెల్సీకి గోవింద్ రెడ్డి కేవలం వార్డు నెంబర్ కూడా గెలవనేని వారికి ఒకరిద్దరి మాత్రమే ప్రాధాన్య తీస్తూ పార్టీ మొదలు పెట్టిన అప్పటినుంచి జండా పట్టుకొని ప్రతి కార్యకర్త పార్టీకి సేవ చేసే కార్యక్రమంలో నిమగ్నమై 2019 సంవత్సరంలో జగన్మో హన్‌రెడ్డిని ముఖ్య మంత్రి చేస్తే. మాకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి అధికారం అండబెట్టుకొని కేవలం తన దగ్గర చెంచాగిరి చేస్తున్న ఒకరిద్దరికి అధికార పదవులు ఇస్తూ వారికి మాత్రమే ప్రాధా న్యతిస్తూ పార్టీ కోసం కష్టపడిన వారిని దూరం పెడుతూ వారికి సరైన ప్రాధా న్యత ఇవ్వకుండా గ్రామ పంచాయతీ తరపున పనులు చేసుకుంటే వాటి కి సంబంధించిన బిల్లులు రానివ్వకుండా అధికారులకు ఆంక్షలు విధిస్తూ అకుం జారి చేయసా. సమస్యలు ఇట్లే ఉంటే పార్టీ 2024 సంవత్సరంలో ఎమ్మెల్యే టికెట్ గెలవడం కాదు కదా ఒక సర్పంచ్ కూడా గెలవలేని దీనమైన స్థితిలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లిపోతుందని అక్కడక్కడ గుసగుసలు వినిపిస్తు న్నాయి. బద్వేల్ నియోజక వర్గ సమస్యలపై కేంద్ర వైఎస్సార్సీపీ పార్టీ అధిష్టానం పరిష్కార దిశలో చేయా లని లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన నష్టాన్ని ఎదురుకోగా తప్పదని విశ్వనాథరెడ్డి సత్యనారాయణరెడ్డి అక్కడికి హాజరైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

## వైసీపీ ప్రభుత్వ కక్షసాధింపులో భాగమే చంద్రబాబు అక్రమ అరెస్టు

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు



ప్రొద్దు టూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగానే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నా యుడుపై తప్పుడు కేసులు బనా యించి అక్రమంగా అరెస్టు చేశారని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్ల బోతుల నాగరాజు విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరస నగా రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలలో ఆదివారం ఆయన నిరసన దీక్ష చేపట్టారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ పాలనలో విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో యువతను ప్రజలను చైతన్య పరిచేందుకు టిడిపి జాతీయ కార్యదర్శి నారా వైసీపీ ప్రభు త్వం పెడుతున్న అక్రమ కేసులకు టిడిపి నాయకులు భయపడే ప్రసక్తే లేదని ప్రజలు టిడిపి పాలనకై ఎదురుచూస్తున్నారని వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బీసీ నాయకులు బొర్రా రామాంజనేయులు బాతుల సుబ్బరా యుడు పల్లా సాయి రాం ఉండా లక్ష్మయ్య గుర్రం వెంకటేష్ శివశంకర్ ఎలి గండ్ల బాలయ్య అచ్చు వెంకట్రాముడు పాల్గొన్నారు.

## విజయవంతమైన గ్రేటర్ రాయలసీమ వడ్డెరుల మేధోమదన సదస్సు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

పులివెందులలోని విజయ్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన గ్రేటర్ రాయలసీమ వడ్డెరుల మేధోమదన సదస్సు విజయవంతమైంది. పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సమన్వయకర్త డాక్టర్ వల్లెపు వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి గ్రేటర్ రాయలసీమ పరిధిలోని 10జిల్లాలు, 67 నియోజకవర్గాలు, 28 మున్సిపాలిటీలు, 287మండలాల వడ్డెరుల ప్రతినిధులతో వడ్డెరులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక అంశాలపై మేధోమదన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యుడు ఏసురత్నం మాట్లాడుతూ రాష్ట్రంలోని వడ్డెర్లకు ప్రస్తుతం ప్రభుత్వం రాజకీయ ప్రాధాన్యతను కల్పించిందని తెలిపారు. ఉద్యోగ సంఘాల గౌరవ సలహాదారులు శ్రీరాములు మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల వెంకటరమణ మాట్లాడుతూ వడ్డెర్లకు ఆశ్రమ పాఠశాలల ద్వారా విద్యను అందించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు బీమా, ఎక్స్‌గ్రేషియోను చెల్లించి ఆదుకోవాలని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోనూ వడ్డెర్లు 5 నుండి 75వేల ఓటు బ్యాంకు కలిగి ఉన్నారని, వారికి రాజకీయంగా సము చిత స్థానం కల్పించాలని కోరారు. రిటైర్డ్ జేడీఏ నాగన్న మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో వడ్డెరులు వెనుకబడి ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వివరించారు. అనంతపురం జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్డె వెంకట్ మాట్లా డుతూ వడ్డెర్ల హక్కులను రాజ్యాంగం ప్రకారం రావల్సిన రిజర్వేషన్లు పోరాటాల ద్వారా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఐసీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు గొడ్డలి వెంకటేష్ మాట్లాడుతూ వడ్డెర్లకు 50ఏళ్లకే పెన్షను మంజూరు చేయాలని, యంత్రాలలో 60శాతం సబ్సిడీతో వడ్డెర్లకు అవకాశం కల్పించాలని, క్వారీలు, మైనిగులలో వడ్డెర్లకు రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. వడ్డె వృత్తిలో సాంకేతిక శిక్షణ, ఉపాధి కార్యక్రమాలను ప్రభుత్వాలు కల్పించి జీవనోపాధిని మెరుగు పరచాలన్నారు. కార్యక్రమంలో దేరంగుల ప్రశాంత్, కొండయ్య, రమణ, కిషోర్, చంద్రమౌలి, చలం, చలపతి, నరేష్, లోకేష్, కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు జిల్లాల వడ్డెర నాయకులు పాల్గొన్నారు.

## మానవ జీవనగమనంలో విశ్వకర్మల పాత్ర విశిష్టమైనది

### ఆచార్య రఘునాథరెడ్డి

వైవీయూ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మనిషికి కావలసిన కనీస వసతుల్కెన కూడు, గూడు, గుడ్డ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర విశిష్టమైందని యోగి వేమన విశ్వ విద్యాలయ కళాశాల ప్రిన్సి పాల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వ హించేలా ఆదేశాలు జారీచేసిన సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతిని వృత్తి పనిముట్ల ప్రదర్శనను నిర్వ హించింది. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగన్నారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వెంకట్రామి రెడ్డి మాట్లా డుతూ వృత్తి కళాకారులు నైపుణ్యంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచు కోవాలన్నారు. మరో విశిష్ట అతిథి, ఎస్.కె.ఆర్ అండ్ ఎస్.కె.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా? వి.సలీమ్ బాష మాట్లాడుతూ వృత్తి కళాకారుల నైపుణ్యాన్ని, వృత్తిలో ఉన్న ఒడిదుడుకులను కవితా రూపంలో ప్రకటించారు. గౌరవ అతిథి, జిల్లా బి.సి.సంక్షేమశాఖాధికారి డా.వల్లూరు బ్రహ్మయ్య మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతివృత్తి కళాకారులకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారు జీవితంతో ఆర్థికంగా స్థిరపడేందుకు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి లోన్లు మంజూరు చేస్తోందన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతితోపాటు పనిముట్ల ప్రదర్శనను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పాఠం బోధించినప్పుడు కలిగే అవగాహన కన్నా ప్రత్యక్షంగా చూడడం వల్ల కలిగే అనుభూతి శాశ్వతమైం దన్నారు. కార్యక్రమంలో గోపాల్, డా.వెల్లాల వేంకటేశ్వరాచారి, భూపతి రాయల్, శ్యాం సుందర్ రెడ్డి, కొండూరు జనార్దన రాజు, కరీముల్లా, కొత్తపల్లి రామాంజనేయులు, మురళి, శాంతారామ్, ఎస్.కె. ఆర్ అండ్ ఎస్.కె.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల అధ్యా పకులు, విద్యార్థులు, బాలవికాస్ పాఠశాల విద్యార్థులు, విశ్వవిద్యాలయ పరి శోధక విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సమాజ ఆణిముత్యం విద్వాన్ డాక్టర్ హనుమంతరావు

### బ్రాహ్మణ సంఘ ఆత్మీయ సదస్సులో వక్తల ప్రశంస

బద్వేల్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



బ్రాహ్మణ సమాజంలో ఆణి ముత్యం భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు అని బ్రాహ్మణ సమైక్య సమాఖ్య గౌరవాధ్యక్షులు డాక్టర్ జి గోపీనాథ్, అధ్యక్షులు జీవీ శివరావు, కార్యదర్శి మాచిరాజు రమణయ్య, శాస్త్రి మ్యాట్రి మోనియల్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పక అధ్యక్షులు అప్పజోడు శ్రీనివాస శాస్త్రి, అర్చక పురోహిత సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మధురభారతం సుధీర్ శర్మ ప్రశం సిం చారు. ఆదివారం నగరంలోని సంస్థ కార్యాలయంలో జిల్లా బ్రాహ్మణ ఆత్మీ య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్వాన్ డాక్టర్ గానుగ ెంట హనుమంతరావు 77 సంవత్సరాల వయసులో కూడా ఆటు సాహితీ సేవ, ఇటు సమాజసేవ ఒంటి చేత్తో చేస్తున్నారన్నారు. అంతేకాక మహా కవయిత్రి మొల్లమాంబకు అఖండ కీర్తిని ఆర్జించి పెట్టిన సాహితీ కోవి దుడని కొనియాడారు. హనుమంతరావు జన్మదినం బ్రాహ్మణ సమాజా నికే పెద్ద పర్వదినమని అభివర్ణించారు. అనంతరం రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూ వరుల వివాహ సమాచార పుస్తకం ఆవిష్కరించారు. అంతకుముందు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావును శాలువలు, కానుకలు, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు ముని రామచంద్రరావు, శంకర నారాయణ, నరసింహారావు, ఉమా మహేశ్వ రరావు, లక్ష్మీదేవి, బాలాజీ, నాగరాజు, పద్మావతి, శివశంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతుశాస్త్ర శాఖ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో ఓజోన్ పరిరక్షణ అవగాహన ర్యాలీ

కడప సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



పెరుగుతున్న కాలుష్యం మరియు తరిగిపోతున్న వనరుల దృశ్య ఓజోన్ పొర క్షీణతకు గురి అవుతుందని ఓజోన్ పొర యొక్క సంరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ తెలియజేసి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి రవిశేఖర్ మాట్లాడుతూ జీవజాతుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యం గా మొక్కలను పెంచడం కాలుష్యాన్ని నివారణంచే మార్గా లను ఎన్నుకోవడం ఓజోన్ ఓజోన్ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావా లని సూచించారు పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై సావిత్రి ఏ నాగరాజు శివరామకృష్ణ విద్యార్థులకు ప్లేకార్డులతో ఉన్న స్లోగన్‌ల ద్వారా కళాశాల నుండి అవగాహన ర్యాలీని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఓజోన్ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీని కొనసాగించారు. కార్యక్రమంలో అధ్యా పకులు నాగేంద్ర కుమార్ నాగేశ్వర్రెడ్డి నారాయణరావు మహేష్ సురేష్ రాజ శేఖర్ రెడ్డి తిలక్ బోధినేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తమపై దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తాము దొంగగా బంగారు ఉమ్రా నుండి తెచ్చామని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారని దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అల్ నూర్ ట్రావెల్స్ అధినేత చాంద్ బాషా హెచ్చరిం చారు ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఉమ్రా యాత్ర ముగించుకుని హైదరాబాద్ విమానాశ్ర యానికి చేరుకోగా అక్కడ కష్టం అధికారులు తన లగేజ్ ను చెక్ చేశారన్నారు. నా వద్ద ఉన్న ఆరు మెడలో గొలుసులకు పన్ను కట్టి రసీదు తీసుకోవాలని అధికారులు కోరగా లక్ష 38 వేల రూపాయలు చెల్లించి పన్ను రసీదు తీసుకొని విమానాశ్రయం బయటికి వచ్చానన్నారు నా సోదరుని కుమారుడు వాష్ రూమ్ కు వెళ్లే క్రమంలో తన అన్న కొడుకు దగ్గర ఆరు మెడలో గొలుసులు ఉంచి వెళ్లాను అన్నా రు అక్కడ ఉన్న పోలీసులు చెకింగ్ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి దగ్గర 600 గ్రాములు బంగారు స్వాధీనం చేసుకొని అక్కడే ఉన్న మా సోద రుని కుమారుడును తనిఖీ చేశారు అతని వద్ద ఆరు బంగారు గొలుసులు ఉన్నాయని పోలీసు స్టేషన్కు పిలిచుకుని వెళ్లడం జరిగిందన్నారు ఆ విషయం తెలుసుకున్న తాను వెంటనే పోలీసులకు తాను చెల్లించిన పన్ను రసీదును చూపించగా తక్షణమే పోలీసులు తమను పంపించేశారన్నారు మాపై ఎటు వంటి కేసులు కానీ ఎఫ్ ఐ ఆర్ లు కానీ నమోదు కాలేదు అన్నారు

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

సాంకేతిక రంగంలో అద్భుతాలు సృష్టించి ఇంజినీర్లందరికీ ఆదర్శప్రాయుడు గా నిలిచిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హౌసింగ్‌బోర్డు కాలనీలోని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ లోకల్ సెంటర్‌లో 56వ ఇంజినీర్స్‌డే వేడుకలు జరిగాయి. ఛైర్మన్ బ్రహ్మానందరెడ్డి, సెక్రటరీ నరేం దర్‌రెడ్డి పలువురు అధికారులు ఇంజినీర్లు విద్యార్థులు పాల్గొన్నారు. కార్య క్రమంలో ఇంజినీర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ సెక్రటరీ గంజికుంట గణే ష్, అల్ట్రాటెక్ సిమెంటు టెక్నికల్ మేనే జర్ చక్రవర్తిరెడ్డి, మార్కెటింగ్ మేనే జర్ విజయ శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ఇంజి నీర్లు, యువఇంజినీర్లు, పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

షేక్ నసీమ్‌సర్దార్ తండ్రి : బాషు సాహెబ్ డి.నెం. 6/724, కాలేజీ రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్, మం॥ వైఎస్ఆర్ జిల్లా, ఎ.పి. నా పాస్‌పోర్టు నెం. F1737067 జిరాక్స్ సెంటరువద్ద పోయినది. దొరికినచో పైఅడ్రస్‌కు తెలుపగలరు.

# వర్గీకరణ బిల్లు చేపట్టకపోతే శంకరగిరి మాన్యాలే

– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్



తంబళ్లపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే అధికార బీజేపీతో పాటు రాజకీయ పార్టీలను మాదిగ జాతి యావత్తు శంకరగిరి మాన్యాలు పట్టిస్తామని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు భాస్కర్ హెచ్చరించారు. ఆదివారం రిలే నిరాహారదీక్షకు పూర్తి మద్దతు తెలిపిన తెదేపా నాయకులకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ ఇన్‌ఛార్జి వేటా మల్లికార్జున, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప, తంబళ్లపల్లె కో ఇన్‌ఛార్జి తిరుపాల్, కాల్వపల్లి భాస్కర్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన బీజేపీ చివరి అవకాశంగా ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని ఇతర రాజకీయ పార్టీల మద్దతు పలకాలని లేదంటే యావత్ భారతదేశంలోని మాదిగ జాతి మొత్తంతో కురుక్షేత్ర యుద్ధం తప్పదన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా అణగారిన మాదిగ సోదరఉల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోతే డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆత్మక్షోభతో పాటు ఎస్సీ వర్గీకరణ పోరాట సమరయోధుడు మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలు వృథా కారాదాన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యువత అధ్యక్షుడు గంగరాజు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ యువనేత గంగాదర్, మారప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబును విడుదల చేయకపోతే ఆందోళనలు ఉధృతం

– మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి హెచ్చరించారు. ఆదివారం క్రాస్ రోడ్డు వద్ద దీక్షా శిబిరంలో తమకు మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబును విడుదల చేయాలని అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. దేశ వ్యాప్తంగా చంద్రబాబునాయుడు విడుదలకు ప్రజలు పూజలు చేస్తున్నారని మచ్చలేని మణిరత్నంగా అశేష ప్రజాధరణతో ఘన విజయవంతో మా నాయకుడు తిరిగి రాష్ట్ర ప్రజలకు దశ దిశతో మార్గదర్శకుడిగా నిలవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు గంగరాజు, మాజీ జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, కోట బీఎంఆర్ మాజీ ఎంపీటీసీలు చలపతి నాయుడు, రాజేష్, కోటకొండ రెడ్డప్ప, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, మ్యూజికల్ శివ, గోపీదిన్నె సుధాకర్, కొట్టాల సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, వేట మల్లికార్జున, వెంకటప్ప, తిరుపాల్, కాల్వపల్లి భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా హజ్మీర్‌లో ప్రార్థనలు



మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు త్వరలో బెయిల్ రావాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్ హజ్మీర్, షిర్డిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం ఆయన కుటుంబసభ్యులతో కలసి హజ్మీర్‌కు వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్ష కారణంగా అక్రమంగా అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న చంద్రబాబునాయుడుకు బెయిల్ రావాలసి పుణ్యక్షేత్రాల్లో ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడుతో పాటు వివిధ కేసుల్లో అరెస్టు అయిన తెలుగుదేశం పార్టీ నాయకులకు త్వరలో బెయిల్ రావాలని ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు.


# ఘనంగా పెరియార్ రామస్వామి జయంతి




మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

పెరియార్ రామస్వామి నాయకర్ 144వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన యువసేన ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ ప్రముఖ సంఘ సంస్కర్త ఆదునిక విప్లవ వాది సామాజిక ఉద్యమ నేత, ద్రవిడ ఉద్యమ పితామహుడు, దక్షిణ భారత సొక్రటీస్‌స్వాభిమాన, వివాహాల సృష్టికర్త, కులనిర్మూళన జరిగినపుడే పూర్తి స్వేచ్ఛ, స్వాంతంత్ర్యం వచ్చినట్లు అని చెప్పిన మేధావి, ఉద్యమ కారుడు, అలుపెరగని పోరాట వీరుడు పెరియార్ అన్నారు. ఆయన ఆదర్శాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు చిరు, గణేష్, ఆది, నవీన్, బాబా, సుదాకర్, పూర్ణ, జగదీష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్దంగా సొసైటికాలనీ పార్కు




మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రధాన ప్రాంతమైన సొసైటికాలనీలోని పార్కు ప్రారంభానికి సిద్దంగా ఉంది. సుమారు రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన పార్కు త్వరలో ప్రారంభం కానున్నది. రాజంపేట ఎంపి, లోకసభపక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలచే పార్కు ప్రారంభించేందుకు మున్సిపల్ అధికారులు సిద్దం చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ మున్సిపల్ పార్కు నామకరణంతో ప్రారంభించేందుకు సిద్దం చేశారు. జిల్లాలోనే సొసైటికాలనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ కాలనీలో అత్యధిక ధనవంతులతో పాటు ఉన్నత ఉద్యోగపదవుల్లో పదవీవిరమణ పొందిన వారు నివాసాలు ఉంటున్నారు.

# పట్టణంలో రోడ్లు అభివృద్దే ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

పట్టణంలో రోడ్లు అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని 25వ వార్డు సిద్దమ్మ లేవుట్‌లో రోడ్లు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజా అవసరాల మేరకు రోడ్లు పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రోడ్లు నిర్మాణాలతో పాటు మురికినీటి కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యలపరిష్కారానికి ప్రభుత్వం ప్రతి ఒక్కటి వేస్తుందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారికి నవరత్న పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, వైసిపిపార్టీ నాయకులు హౌసింగ్ సదాశివారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, వెలుగు చంద్ర, చిప్పిలి మల్‌రెడ్డి, రామిరెడ్డి, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

# బాబుతో మేము సైతం....
# నాల్గవరోజు కొనసాగిన దీక్షలు



మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

బాబుతో మేముసైతం అంటూ పట్టణ టిడిపి నాయకులు నాల్గవరోజు ఆదివారం రిలేనిరాహారదీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తనయుడు నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశశ్విరాజ్, దొమ్మలపాటి చాణిక్యరాజ్‌ల ఆధ్వర్యంలో అన్నమయ్యసర్కిల్‌లో రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. బాబుకు మద్దతుగా మేముసైతం అన్న నినాదంతో నిరాహరదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, ఆంజినేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు బండి సిద్దప్ప, నాయకులు ఎస్ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ, రామసముద్రం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హెల్పింగ్‌మైండ్‌సంస్థచే వినాయక ప్రతిమలు పంపిణీ

అబూబక్కర్ సిద్దిక్



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

సోదరభావాన్ని తెలియజేస్తూ హెల్పింగ్‌మైండ్ సంస్థ బృందంచే ఆదివారం పట్టణంలో తన కార్యాలయం వద్ద ఉచితంగా వినాయక ప్రతిమలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవసాపకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ మత సామరస్యాన్ని పెంపొందిస్తూ, సోదరభావంతో పర్యావరణ పరిరక్షలో భాగంగా 400మట్టి వినాయకుల ప్రతిమలు, 400 మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గత ఏడేళ్ళగా వినాయక చవితిని పురష్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పంపిణీ చేసిన పూలకుండలో నిమజ్జనం చేయాలని తెలిపారు. అదేవిధంగా అందరూ బాగుండాలి, అందులో మేముండాలి అన్న నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్ సభ్యులు సునీల్, పురుషోత్తం, హనీఫ్, ఫయాజ్, రెడ్డికిరణ్, గౌతం, అమీన్, భాగ్యమ్మ, లక్ష్మీ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా శివాలయంలో పూజలు



కేవి.పల్లె, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేవి.పల్లె మండలం గోరంట్లపల్లె నందు పీలేరు నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కన్వీనర్ చీకటిపల్లె తాతయ్య, మండల అధ్యక్షులు రామానులు ఆద్వర్యంలో భారత ప్రధాని భావితరాలకు ఆశాజ్యోతి మన ప్రియతమ నామకుడు శ్రీ నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని శివాలయం నందు పూజా కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి లబ్దిదారులను కలుపుకుని పరమేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా నరేంద్రమోడీకి ఉండాలని అదేవిధంగా వారికి నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయరారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కన్వీనర్ చీకటిపల్లె తాతయ్య మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటి నాయకులు మన ప్రియతమ నరేంద్రమోడీ భారతదేశాన్ని కేంద్ర బిందువుగా చూపించడం జరిగిందని అటువంటి నాయకుడు భారతదేశానికి చాలా అవసరమని మొదటి దేశం రెండవది పార్టీ తరువాత వ్యక్తిగతమైనటువంటి నినాదంతో సబ్కాసాత్ , సబ్కాకాస్ సబ్కావిశ్వాస్ అనేటువంటి ఆలోచనతో ప్రజలందరిని మమేకం చేస్తూ భారతదేశాన్ని అభివద్ది పథంలో ముందుకు తీసుకోవడం జరుగుతుందని అటువంటి గొప్ప నాయకుడు భారతదేశంలో జన్మించడం మనందరి అదష్టంగా భావించాలని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బాజాపా అధ్యక్షులు గుండ్లూరు రామానుజులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిమ్మనపల్లె పురుషోత్తం, గౌతం యశ్వంత్, సతీష్‌కుమార్, రెడ్డీశ్వర, పలువురు గ్రామ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం నుంచి లబ్దిపొందుతున్న పలువురు పాల్గొన్నారు.

# కలికిరి ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో కుక్కకాటు వ్యాక్సిన్

– సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్

కలికిరి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కకాటుకు గురైన రోగులకు చికిత్సలు అందించేందుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని కలికిరి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై.పవన్‌కుమార్ పేర్కొన్నారు. కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీరాబిన్ వ్యాక్సిన్‌తో పాటు అతి ఖరీదైన ఇమ్మినో గ్లోబలెన్స్ వ్యాక్సిన్ కూడా అందుబాటులో ఉందని ఈ వ్యాక్సిన్లు ప్రభుత్వం ఆసుపత్రికి సరఫరా చేసిందన్నారు. బాధితులు కుక్క కాటుకు గురైన బాధితులు ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్సలు చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కుక్క కాటుకు గురైన 35 మంది బాధితులకు తమ వైద్య అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించి చికిత్సలు అందించడంతో వారికి ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా బయట పడ్డారని వారికి ఇంకా మెరుగైన వైద్యసేవలు అందించి ఆదుకుంటామని సూపరింటెండెంట్ తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం

బాబుతో నేను అని గొంతెత్తి చాటుదాం – గాజుల ఖాదర్ బాషా



రాయచోటి టౌన్, సప్టంబర్17,ప్రభాత వార్త:

సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర పార్టీ ఆదేశాను సారం నియోజకవర్గం టడిపి ఇంచార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మున్సిపాలిటీ పరిదిలో బస్టాండు బంగ్లా గాలివీడు కూడలిలో ప్రతి పౌరుడికి కలిసి బాబుతో నేను అని చాటి చెబుతాం కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన తప్పేంటి, నైపుణ్య శక్షణ కేంద్రాలలో మన బిడ్డల ఉద్యోగాలు కలి ్పంచడం నేరమా, కుటుంభం కన్నా బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అని ప్రశ్నించారు. కార్యక్రమమంలో పార్లమెంట్ ప్రచార కార్యదర్శి మహబుబ్ అలిఖాన్, మైనారి సెల్ కార్యదర్శి రఫి ఫెరోస్, మహమ్మద్ ఆలి వెంకటరమణ ఐటిడిసి అధ్యక్షులు మహేంద్ర తదితరులు

# రిలే నిరాహార దీక్షకు సంఘీభావం



వేంపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు వేంపల్లె టీడీపీ నేతలు సంఘీభావం తెలిపారు. ఆదివారం పులివెందులలోని టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం టీడీపీ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డిలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని, కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు ఈ కేసు నుండి కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని, వైకాపా ప్రభుత్వానికి కాలం చెల్లిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జగన్నాథరెడ్డి, శేషారెడ్డి, తిప్పారెడ్డి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారించేందుకే ముళ్లపొదల తొలగింపు



కలికిరి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

కలికిరి–కొమ్మేపల్లి రోడ్డు మార్గంలో రాకపోకలకు ప్రమాదకరంగా మారిన ముళ్లపొదలను ఆదివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ చొరవ తీసుకొని ముళ్లపొదలను తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి ద్విచక్రవాహనదారులకు ఇబ్బందికరంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతుండేవి ఈ సమాచారం ఆర్‌అండ్‌బీ అధికారులకు అందించినా వారు స్పందించలేదు. దీంతో సర్పంచ్ రెడ్డిరామ్ అధికారుల ఆదేశాల మేరకు ముళ్లపొదలను తొలగించారు.

# రైల్వేకోడూరు ఎస్సైగా డా.నాయక్

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు–1 ఎస్సైగా డా.నాయక్ విధులు చేపట్టి స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆదివారం పరిశీలించారు. ఆయన రైల్వేకోడూరు స్థానిక పోలీసు స్టేషన్‌లో 1వ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి స్టేషన్ పనితీరును, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బికెఎంయు విజయోత్సవ ర్యాలీ

సత్తా చాటిన పండుగోల మణి




రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని హెచ్‌ఎంఎం హైస్కూల్లో బికెఎంయు విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పండుగోల మణి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక హెచ్‌ఎంఎం హైస్కూల్లో కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యాచరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు వందలాది మందితో కార్మిక వ్యవస్థను వారు నిర్వర్తించారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, మణి షేక్, హాజీ మాబి, జ్యోతి చిన్నయ్య, రాధాకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టడం శుభపరిణామమని బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశి భూషణ్‌రెడ్డి, కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్‌లు పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని మోదీ విశ్వకర్మ యోజన పథకం ప్రారంభ ప్రత్యక్ష ప్రసారాన్ని ఆదివారం కడప నాగార్జున మహిళా కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, 18 రకాల కులవృత్తుల వారు వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతాదళ్ పార్టీ అధికారంలోకి వచ్చాక దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. బారత ప్రధాని మోదీ 73వ జన్మదినం రోజున విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని 18 రకాల వృత్తుల వారి కోసం తగిన శిక్షణ ఇచ్చి రూ.5వేలు స్టై ఫండ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వారివారి వృత్తులు సంబంధించిన పరికరాల కోసం రూ.15 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు స్థానిక సీఎస్‌సీ సెంటర్లలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. వారికి సహకారం అందిస్తామని కూడా చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, బీజేపీ పక్షోత్సవాలు జిల్లా కన్వీనర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మణరావు, కల్యాణ్, చేపూరి శారద, పద్మభాయ్, అంబికా, లక్ష్మీనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మునగా సతీష్, హరినారాయణ, రామసుబ్బయ్య, సుదర్శన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, 18 రకాల కుల వృత్తుల వారు పాల్గొన్నారు.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోదీ 73వ జన్మదిన వేడుకలు ఆదివారం లక్కిరెడ్డిపల్లెలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట రామరాజు, బాలాజీ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల పక్షపాతిగా నిలిచారని వారన్నారు. పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీనియర్ నాయకులు ఆంజనేయులు, హరిబాబు, జగదీష్, మహేష్, విష్ణు, పార్వతమ్మ, వంకారపు రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి




వేంపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం బీజేపీ నాయకులతో కలిసి స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రూ.13వేల కోట్లతో పీఎం విశ్వకర్మయోజనను ప్రారంభించారని, 18రకాల చేతివృత్తుల వారికి రూ.2లక్షల వరకు రుణం మంజూరు చేస్తారన్నారు. ఒక సామాన్య వ్యక్తి శ్రమిస్తే దేశాన్ని పరిపాలించవచ్చు అని మోదీ నిరూపించారన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు అలుపెరుగని శ్రామికుడిగా పనిచేస్తున్నారన్నారు. జీ20 సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించడం, చంద్రయాన్3తో చంద్రుని ఉపరితలంపై పరిశోధనలు అందుబాటులోకి, ఐఫోన్15 మేడ్ ఇన్ ఇండియా ఇలా అనేక కార్యక్రమాలతో దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుష్మా, బీజేపీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, జిల్లా కార్యదర్శి మునగల చంద్ర, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

రలే నిరాహార దీక్షలో తెలుగు తమ్ముళ్ళు

రాయచోటి,సప్టంబర్17,ప్రభాత వార్త:



రాయచోటి మండలం దిగువ అబ్బవరం పంచాయితీ కమ్మపల్లెలో ఆదివారం ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు తమ్ముళ్ళు పాలాభిషేకం చేశారు. అనంతరం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసును వెంటనే ఎత్తివేయాలంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వడ్లముడి మల్లికార్జున నాయుడు సహకారంతో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్షను చేపట్టారు. అలాగే చంద్రబాబు కోసం మేము సైతం అంటూ రక్తంతో సంతకాలు చేసి సంఘీబావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిగువ అబ్బవరం గ్రామ నాయకులు వాటం చిన్నపరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, స్వామి కొండ నాయుడు, నాగేంద్ర, రాజేంద్ర,బాస్కర్, చిన్నప్ప, చంద్రశేఖర్, గోపాల్,రవి శంకర్, ఇందుకూరు పల్లె యూత్ శేఖర్, చిన్న, బద్రయ్య,ధన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదినం



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు గాంధీ విగ్రహం వద్ద ఇన్‌ఛార్జి గడ్డం చెంగల్‌రాజు, వాకచర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాదచారులకు నేతి మిఠాయిలను పంచిపెట్టారు.

# చంద్రబాబుకు బెయిల్ కోసం ప్రత్యేక పూజలు

**– 101 టెంకాయలు కొట్టి మొక్కుబడి**



**సంబేపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని కొత్తపురమ్మతల్లి ఆలయం, గుట్టపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రబాబునాయుడు మీద అక్రమ కేసులను పెట్టి రిమాండ్‌కు పంపడం రాయచోటి నియోజకవర్గం తెదేపా నాయకుడు మండపల్లి రాంప్రసాద్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగిన తెదేపా విజయం సాధిస్తుందని ఇలాంటి అక్రమ నేరాలు అన్నీ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎద్దుల లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్‌లు నాగేశ్వర నాయుడు, నారా ప్రభాకర్ నాయుడు, టీడీపీ నాయకులు కోటిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, కల్యాణ మండపం రమణ, రాహుల్, రంజిత్‌కుమార్, రామాంజులు, రాజారెడ్డి, సహదేవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణ మట్టిగణపతి విగ్రహాలను పూజించాలి

**– 8 సంవత్సరాలుగా బొమ్మనా ఫౌండేషన్ వారు వినాయక విగ్రహాల వితరణ అభినందనీయం**

**– ఎంవీఐ శేఖర్ రావు, తహసీల్దార్ నాగేశ్వరరావు**



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

వినాయక చవితి పురస్కరించుకొని బొమ్మన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మన సుబ్బరాయుడు, డైరెక్టర్ బొమ్మన విజయ్ కుటుంబ సభ్యుల సహకారంతో బద్వేలు ప్రాంతంలో ఏటా వినాయక చవితి పండగ రోజున మట్టితో తయారు చేసిన వినాయకులను వితరణ చేయడం సంతోషకరమని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రావు, తహసీల్దార్ ఆవులేటి నాగేశ్వరరావు అన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని ముందస్తుగా ఆదివారం బొమ్మన ఫౌండేషన్ వారి సహకారంతో మైదుకూరు రోడ్డు ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద వెయ్యి మందికి పైగా వినాయకుని విగ్రహాలను ఎంవీఐ శేఖర్‌రావు, తహసీల్దార్ నాగేశ్వరరావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ స్వామి వారి విగ్రహానికి పూజలు చేసి సుఖసంతోషాలతో ఉండాలన్నారు. మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పండగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షిస్తూ బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా చేస్తున్న సేవలను వారు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కేశవ, ఆవులేటి శేఖర్ రాయల్, సత్యనారాయణ, కుందేటి చంద్రశేఖర్, బొమ్మన రాము, మనోజ్, సురేంద్ర, చైతన్య, శ్రీకాంత్, వెంకట్, మరియు అప్పారాజుపేట యూత్, బొమ్మన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేను సైతం బాబు వెంట.. చిన్నారి కశ్వికరెడ్డి




**పులివెందుల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :**

నేనుసైతం బాబు వెంట.. అంటూ చిన్నారి కశ్వికరెడ్డి పులివెందులలో దీక్షా శిబిరంలో కూర్చున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఐటీ ఉద్యోగులు పక్క రాష్ట్రాలలో కూడా రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. పులివెందులలో చేపట్టిన నిరాహార దీక్షకు నేను సైతం.. బాబు వెంట అంటూ బ్రాహ్మణపల్లెకు చెందిన చిన్నారి కశ్వికరెడ్డి ఆదివారం సంఘీభావం తెలిపారు. అలాగే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న హయాంలో చేపట్టిన అభివృద్ధి గురించి దీక్షా శిబిరంలో ప్రసంగించింది. చిన్నారి చేసిన ప్రసంగానికి పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి, శిబిరంలోని తెదేపా నాయకులు ముగ్ధులై ప్రసంగం విని చిన్నారిని అభినందించారు.

# ఉపాధ్యాయులపై మంత్రి ధర్మాన అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**–యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్**

**బద్వేల్ అర్బన్,సప్టంబర్17,ప్రభాత వార్త:**



రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియాలో ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని యుటియఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. మంత్రి ధర్మాన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం సాయంత్రం బద్వేలు లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని పొగడవని, ఎప్పుడూ నిందిస్తూ ఉంటారని మంత్రి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ప్రభుత్వం యేటా వేలకోట్ల రూపాయలు విద్యారంగంపై ఖర్చు చేస్తున్నదని, అయితే ఈ ఖర్చువల్ల ప్రభుత్వ విద్యారంగం బలపడితే సంతోషించే వారిలో ఉపాధ్యాయ సంఘాలే ముందుటాయన్నారు. ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు పెట్టినా, విద్యారంగానికి ఎన్ని హంగులు చేకూర్చినా వాస్తవంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతున్నదో మంత్రి సమాధానం చెప్పాలని కోరారు. ఉపాధ్యా యులను పాఠాలు చెప్పనీయకుండా బోధనేతర పనులు ఎందుకు గుప్పిస్తున్నారో మంత్రి తెలపాలని అయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 12వేల పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎందుకు ఏర్పడ్డాయో సమాధానం చెప్పాలన్నారు. జూన్ నెలలో ప్రభుత్వపరంగా బదిలీలు నిర్వహించి, దొడ్డిదారిన వందలాది అక్రమ బదిలీలు ఎందుకు చేస్తున్నారో మంత్రి చెప్పగలరా? అని ఆయన నిలదీశారు. ఎంతో ఒత్తిడికి గురవుతూనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో రాజీలేకుండా పనిచేస్తున్న ఉపాధ్యాయులను నిందించడం మంత్రి స్థాయికి తగదన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడటం ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరుస్తున్నామనే విషయా న్ని మంత్రి గుర్తించాలని, ఉపాధ్యాయులపై, సంఘాలపై మంత్రి ధర్మాన ప్రసాదరావు చేసిన వ్యాఖ్యలనుతక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.

# ఘనంగా అమ్మవారికి పూజలు

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**



మండలంలోని అనంతపురంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణమాసం పోయి భాద్రపదం మాసం రావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతపురం, ఈడిగపల్లె, యలమలవాండ్లపల్లె, చౌటపల్లె గ్రామాలకు చెందిన వారు అమ్మవారికి బోనాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ ఈవో రవీంద్రనాథ్‌రెడ్డి, ఛైర్మన్ నరసింహారెడ్డి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారి మూలవిరాట్, ఆలయ అర్చకులు ఆదిమూలం పెద్దయ్య, చంద్రశేఖర్లు ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, మార్కండేయ, నాగేశ్వరమ్మ, ఆలయ అర్చకులు రెడ్డయ్య, రామచంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# రైతే రాజు.. దేశానికి వెన్నముక రైతన్నలే

**– అరటి సాగుపై అవగాహన..**



**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

ముక్కావారిపల్లె గ్రామంలో ఆదివారం కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు అరటి సాగుపై రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి మరియు అనంతరాజుపేట ఉద్యానవన శాస్త్రవేత్త సందీప్ నాయక్‌లు మాట్లాడుతూ దేశానికి రైతులు వెన్నముక అని వారు పచ్చగా ఉండాలని తెలిపారు. అరటి మరియు మామిడి పంటలో పోషక యాజమాన్యం, నీటి యాజమాన్య తెగుళ్ల నివారణ, సాగులోని మెళకువలను రైతులకు వివరించారు. కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ అరటి సాగుకు సాధారణ డ్రిప్ ఎరువుల కంటే కంపెనీ ప్రత్యేక ఉత్పత్తులైన బనానా ఫీట్సాల్ 1 మరియు బనానా పిట్సాల్ 2 వాడితే లాభాలు అధికంగా ఉంటాయని వివరించారు. డివిజనల్ ఆగ్రోనిమిస్ట్ సుదాకర్‌రెడ్డి, కంపెనీ స్పెషాలిటీ మరియు సేంద్రియ ఎరువుల గురించి ఉత్పత్తుల గురించి వివరించారు. అనంతరం క్విజ్ పోటీలలో గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త ముక్కా సాయి వికాస్‌రెడ్డి, సర్పంచ్ శ్రీధర్, వేణుగోపాల్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు మాధవన్, అలీ, నర్సిరెడ్డి, నాగ శివారెడ్డి, సచిన్, ఎరువుల డీలర్లు శ్రీనివాసరెడ్డి, మల్లేశ్వరి, రైతులు సోదరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**దువ్వూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

స్థానిక దువ్వూరు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం దువ్వూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దుస్తులను అందజేశారు. ప్రధాని మోదీ 73వ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరవేటి హరికృష్ణ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ పుట్టిన రోజు సందర్భంగా 18రకాల చేతివృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వారా రూ.2లక్షలు రుణం అందిస్తారని అలాగే రూ.15వేలు శిక్షణ పనిముట్లు కూడా అందజేస్తారన్నారు.కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు నరసింహారెడ్డి, రవీంద్రనాత్, బ్రహ్మాచారి, బాలనాగిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం

**పర్యావరణాన్ని కాపాడుదాం**



**పీలేరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:**

స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో వినాయకచవితి పురస్కరించుకుని మట్టి వినాయక ప్రతిమలు ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలన్నారు. మట్టి విగ్రహాలను పూజించడం వలన పర్యావరణం కాలుష్యం కాకుండా పరిరక్షించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంభం భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎన్.వి.చలపతి శివగణేష్ హోటల్ యజమాని తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో వైకాపాకు భారీ షాక్

**– 50మంది టీడీపీలో చేరిక**




**పులివెందుల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :**

పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాంతానికి చెందిన సాతుపాటి శ్రీను, 50మంది యువకులు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో ఆదివారంతెదేపాలో చేరారు. ఈ సందర్భంగా కావేటి శ్రీను మాట్లాడుతూ మేము, మా కుటుంబాలు 30ఏళ్ల నుండి వైఎస్ కుటుంబానికి సేవచేసినా ఇంతవరకు తమకు ఏమీ చేయలేదన్నారు. ప్రస్తుతం తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు చూసి తట్టుకోలేక ఒక్కక్షణం కూడా వైఎస్ఆర్‌సీపీలో ఉండకూడదని నిర్ణయించుకుని మేమంతా తెదేపాలో చేరామని తెలిపారు. జగన్‌రెడ్డి సీఎం అయితే పులివెందులకు పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తాడనే ఆలోచనతో కృషి చేశామన్నారు. కానీ ఒక్క కొత్త పరిశ్రమ కానీ, ఒక్క ఉద్యోగం కూడా ఇప్పించలేకపోయాడని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బీటెక్ రవి విజయం కోసం పనిచేయాలని ఆకాంక్షించి పార్టీలో చేరామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ చంద్రబాబు జైలులో ఉన్నా కూడా స్వచ్ఛందంగా పులివెందుల నుండి మేముసైతం.. బాబుకోసం అంటూ ఇంతమంది యువకులు జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల నుండి తెదేపాలో చేరడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే పరిస్థితులు ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సీపీ పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడిస్తాం

**దీక్షకు సంఘీబావం తెలిపిన జనసేన నాయకులు**

**రాయచోటి,సప్టంబర్17,ప్రభాత వార్త:**



వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఓడిస్తామని మైనార్టీ సోదరులు ముక్తకంఠంతో ఆరోపించారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా ఐదవరోజు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరంలో భారీగా మైనార్టీ సోదరులు సంఘీబావం తెలిపుతూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. బాబు కోసం నేను సైతం అనే కార్యక్రమము ద్వారా మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ముస్లీం మైనార్టీ సోదరులతో కలసి సంతకాలు చేసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో నిప్పులా ఉన్నారన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాటి అవినీతి అక్రమాలు జరగకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి 10సంవత్సరాలు వెనకబడి పోయిందని తెలిపారు. పరిపాలన పరం గా చేతకాని ముఖ్యమంత్రి పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతి పక్షాలపై కేసులు పెట్టుకుటూ బయ బ్రాంతులకు గురి చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు అన్ని రాష్ట్రాల నాయకులు, ప్రజలు ఖండిస్తున్నారని తెలిపారు. ఇతర దేశాల్లో కూడా చంద్రబాబు అరెస్టు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దీక్షలో జనసేన నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రిలేని రాహార దీక్షలో తెలుగుదేశం పార్టీ రాయచోటి అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా బాబు రాక తప్పదు

**పంతగాని, ప్రవీణ్‌కుమార్**




**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసులో ఇరుక్కొని జైలుకు వెళ్లిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంవలే వస్తారని, వెంటనే అధికారపార్టీకి శృంగభంగం తప్పదని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా కోడూరుకు వచ్చిన నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు, రైల్వేకోడూరు సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, బొక్కసం సునీల్‌లు ఘనంగా స్వాగత సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యదశ నుండే రాజకీయాల్లో ఉన్నతస్థాయికి చేరే నాయకత్వంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఒకరని, ఈ సందర్భంలో అలవాటు లేని పాదయాత్రను బాబుగారిపై నమ్మకంతో పాదయాత్ర చేపట్టడం జరిగిందని ఆయన పాదయాత్ర శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేవిధంగా తిరుమలకు పాదయాత్ర చేపట్టారని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. వైద్యవృత్తి చేపట్టి పాదయాత్రలో తనకంటూ ఒక ప్రత్యేకతను చూపిస్తూ రైల్వేకోడూరుకు పాదయాత్ర చేపట్టడం అత్యంత గొప్ప విషయమని పంతగాని అన్నారు. అనంతరం స్థానిక టోల్‌గేటు నుండి వందలాది మంది కార్యకర్తలతో తిరుమలకు పాదయాత్రను చేపట్టారు. అనంతరం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని, ఆయనకు అధికార పార్టీ తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపించడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బొక్కసం చలపతి, కట్టా గుండయ్యనాయుడు, లారీ సుబ్బరాయుడు, రామాంజులునాయుడు, సూర్యప్రకాష్‌నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, చిగురుపాటి శంకర, అమర్, మందపాటి శంకరయ్య, తెలుగుదేశంపార్టీకి చెందిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ జగన్‌సర్కార్‌కు శాపం

**పారిశ్రామికవేత్త జిఎన్ నాయుడు**

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త**

దేశంలోనే విజన్ ఉన్న నేతగా ప్రపంచంలో అగ్రరాజ్య దేశాలు సైతం అభిమానించే తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును జగన్ సర్కార్ అరెస్ట్ చేసి కొరివితో తల గోక్కుందని ఆ పార్టీకి అదే శాపం అవుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశంపార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జిఎన్ నాయుడు పేర్కొన్నారు. 5వ రోజు రాజంపేటలో చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా జరిగిన నిరాహార దీక్షల్లో కూర్చొన్నారు. అంతకుముందు తన నివాసంలో కలిసి పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా శిబిరం వద్దకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి మాజీ రీజనల్ ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, పొందూరు కొండయ్యనాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు, టి.సంజీవరావు, బాపనయ్యనాయుడు పాల్గొన్నారు.

## మాచుపల్లెలో జగన్‌రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా సిద్దవటం మండలం మాచుపల్లెలో నియోజకవర్గ సీనియర్ నేత జగన్‌రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. సైకో జగన్ పోవాలి. చంద్రాబు రావాలి అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కల్లుగీత కార్మిక ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మాచుపల్లె టిడిపి నేతలు పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, కాడే శ్రీనివాసులునాయుడు, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరుగా కుళాయప్ప బాధ్యతలు



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

బద్వేలు విద్యుత్తుశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరుగా ఆదివారం ఎం.కుళాయప్ప బాధ్యతలు చేపట్టారు. బద్వేలులో డీఈఈగా పని చేసిన రవిచంద్రశేఖర్ సాధారణ బదిలీలో భాగంగా అనంతపురం జిల్లాలోని మడకశిర సబ్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో హిందూపురం టౌన్ ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న కుళాయప్ప బద్వేలు విద్యుత్తు డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరుగా బాధ్యతలు చేపట్టారు. విద్యుత్తు శాఖ టౌన్ ఏఈ మేరీశర్మిలా రాణి, రూరల్ ఏఈ చిన్నయ్య, అట్లూరు ఏఈ విజయ్‌కుమార్, బి.మఠం ఏఈ రవిశంకర్‌తో పాటు పలువురు విద్యుత్తుశాఖ సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఈ కుళాయప్ప మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని లోవోల్టేజీ సమస్యలు లేకుండా చేస్తామని బద్వేలు ప్రాంతంలో ఎక్కడ విద్యుత్తు సమస్యలున్నా తమ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధ్యాయులకు గురుస్పందన అవార్డులు

**రాయచోటి,సప్టంబర్17,ప్రభాత వార్త:**



అన్నమయ్య జిల్లాలో పని చేస్తున్న నలుగురు ఉపధ్యాయులకు స్పందన ఇదా ఇంటర్నేషనల్ పౌండేషన్ వారు గురుస్పందన అవార్డులు ఇచ్చి సత్కరించారు. ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని కెయస్‌యన్ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమవేవంలో ఈ ఉపాధ్యాయులను దుశ్శాలువలతో మొమెంటో ఇచ్చి సత్కరించారు. సన్మానం పొందిన వారిలో సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు మడితాటి నరశింహారెడ్డి, డైట్ లక్చరర్ అసాదుల్లా బాషా, మోటకట్ల జాల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని బిఎస్ పద్మావతి, గాలివీడు గేట్ ఎంపీపిఎస్ ఉర్దూ ఉపాధ్యాయులు షేక్ సజ్జాద్‌లు ఉన్నారు. వీరంతా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఆత్మహత్యల నివారణ వంటి వివిధ సామాజిక సమస్యలపై విద్యార్థులకు, ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో వీరు అవర్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ సంస్థ నుండి అవార్డు రావడం తమకెంతో సంతోషాన్నిచ్చిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమమంలో సంస్థ చైర్మేన్ సామ్యుల్ రెడ్డి, అనంతపురం జెయన్‌టియు ప్రిన్సిపాల్ ఎస్వీ సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, డైట్ లక్చరర్ నాగరత్నమ్మ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**– మట్టి వినాయక బొమ్మలు పంపిణీ**



**సంబేపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

ప్రధాని జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ రాయచోటి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ అరమాటి శివగంగిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సంబేపల్లి మండలం పీఎన్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. భాజపా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాష్‌నగర్ కాలనీ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మోదీ జన్మదిన వేడుకలను ఒక పండగలా జరుపుకుంటున్నారన్నారు. వారి జన్మదినంను పురస్కరించుకొని దేశంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి కావడంతో విశ్వకర్మ కౌశల్ యోజనను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.13వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు జయచంద్ర, రమేష్‌రెడ్డి, షకీల్, ఎస్సీ మోర్చా అసెంబ్లీ ఇన్‌ఛార్జి పెడబల్లి నాగభూషణం, సుబ్బయ్య, స్వామి, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మానం



**నందలూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల ప్రమోషన్లలో నందలూరు మండలంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఉన్నత పాఠశాలకు పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఎస్.శామ్యూల్, జి.నిత్యపూజయ్య తదితరులను యుటిఎఫ్ నందలూరు మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందలూరు ఎంఇఒ-1 ఎల్.నాగయ్య, ఎంఇఒ-2 అనంతక్రిష్ణలు మాట్లాడుతూ శామ్యూల్, నిత్యపూజయ్యలు మండలంలో పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. జిల్లా స్థాయిలో విద్యాభివృద్ధిపరంగా నందలూరు కీర్తిప్రతిష్టలు పెంచారని తెలిపారు. వృత్తిపరంగా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిల్లా హరిప్రసాద్, స్థానిక యుటిఎఫ్‌నాయకులు షేక్ రౌఫ్‌బాషా, వై.మస్తాన్‌రెడ్డి, కె.రమేష్, జి.కృపానందరం, ఎం.హరినాథ్, సుధాకర్, ఇమాంబాషా, ఆరెం చిన్నరెడప్ప, ఆనంద్, ఎస్‌టియు నాయకులు పుత్తా లీలాకృష్ణయ్య, పిఆర్‌టియు నాయకులు సురేష్, పి.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.


# తులసిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**వేంపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :**

మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు ఆదివారం కలిశారు. వేంపల్లెలోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి ఛార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు శివ, విద్యార్థి విభాగం జిఆల్ల అధ్యక్షుడు బాబులు కలిసి రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, పార్టీ బలోపేతం గురించి చర్చించారు. కడపలోని రిమ్స్ ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కాన్ వద్ద జరిగిన అవినీతి, అక్రమాల గురించి తులసిరెడ్డికి వారు వివరించారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తులసిరెడ్డి దిశానిర్దేశం చేశారు.

# నెమళ్ల పునరుత్పత్తి కేంద్రంలో పరిశుభ్రత



**వేంపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :**

ఇడుపులపాయలోని నెమళ్ల పునరుత్పత్తి కేంద్రంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆదివారం ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీకి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ జె.దీప్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులు అంతరించిపోతున్న జీవజాతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నెమళ్ల పునరుత్పత్తి కేంద్రం ఇన్‌ఛార్జి వెంకటేష్, పాల్గొన్నారు.